నవరత్నాలు దేశానికే ఆదర్శం

జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వర్గాలకు అందిస్తున్న నవరత్నాల పథకాలు దేశానికే ఆదర్శమని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ లబ్ధిదారులకు వివరించారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శ్రీనివాస్ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులతో కలిసి శ్రీనివాస్ గడపగడపకు వెళ్లి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో పలు సమస్యలు పరిష్కరించడానికి రూ.50 లక్షల నిధులు ఇచ్చి అభివృద్ధి చేసినట్టు స్థానికులకు వివరించారు. గ్రామంలోని సామాజిక సమస్యలు ఉంటే పట్టణ సచివాలయ కన్వీనర్ ఎంఎస్ వాసు, గ్రామ పార్టీ నాయకులు కలిసి పనులు ప్రతిపాదిస్తే గడపగడపకు మన ప్రభుత్వం నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధి పనులకు సమాన ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

ఉల్లంపర్రు యానాదుల పుంతలో జడ్పీ నిధులు రూ.13 లక్షలతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు, అలాగే ఉల్లంపర్రులో రూ.20 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాలుకు, దళితవాడలో రూ.10లక్షలతో నిర్మించనున్న డ్రైయిన్ పనులకు జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పట్టణ కన్వీనర్ ఎంఎస్ వాసు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, గ్రామ మాజీ సర్పంచ్ పెదపాటి హవీలా, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రావాడ సతీష్, గ్రామ పార్టీ నాయకులు కాటంరెడ్డి రామారావు, వేంద్ర ప్రసాద్, కవురు రాంపండు, మిడతాని సీతామహాలక్ష్మి, అల్లు శ్రీను, గూడూరి త్రిమూర్తులు, పోతాబత్తుల సత్యనారాయణ, కరక శ్రీను, పూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఉల్లంపర్రులో వృద్ధురాలికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్

నాడు లంచం.. నేడు పారదర్శకత

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: పేదలకు సంక్షేమాన్ని అందించడానికి నాడు జన్మభూమి కమిటీలకు లంచం ఇస్తేగాని అందేదికాదని, నేడు పార్టీలకతీతం అర్హులైన ప్రతీ ఒక్కరికీ పారదర్శకంగా వలంటీర్లు ద్వారా నేరుగా సంక్షేమం అందుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం పెనుగొండ చెరుకువాడలో గడపగడపకు మన ప్రభుత్వంలో పేదలకు అందించిన సంక్షేమాన్ని లబ్ధిదారులకు వివరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. సీఎం జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఇతర సీఎంలు అనుసరిస్తున్నారన్నారు. సంక్షేమానికి, అభివృద్ధికి లక్షల కోట్లు వ్యయం చేసారన్నారు. దీంతో ఉనికిని కోల్పోతామన్న భయంతో ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడానికి నిత్యం ప్రయత్నిస్తున్నారన్నారు. నిన్న మొన్నటి వరకూ సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విమర్శించిన చంద్రబాబు నేడు మాట మార్చి సీఎం జగన్ సంక్షేమ పథకాలను తప్పని సరిగా అమలు చేస్తానని సీఎం జగన్ బాటలోకి వచ్చారన్నారు. ఏనాడు చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. మరింత సంక్షేమం కోసం సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), వైస్ ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీలు తాడి సుబ్బిరెడ్డి, చిన్నం ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, దేవ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ మండల కన్వీనరు నల్లిమిల్లి బాబిరెడ్డి, సేవాదళ్ మండల కన్వీనరు బాలం సత్తిరాజు, ఎస్సీ సెల్ కన్వీనరు బళ్ల బద్రీ,పార్టీ నాయకులు కర్రి వేణుబాబు, దంపనబోయిన బాబూరావు, గాజుల బులిపుల్లారావు, పోదూరి రామయ్య, చెవ్వేటి రాజు, మద్దింశెట్టి భూషణం, సుంకర నాగబాబు, ఆకిశెట్టి చంటి, నాగిశెట్టి నరశింహరావు,మేడపాటి వీర్రెడ్డి, నాగిశెట్టి ఏడుకొండలు, వెలగల శ్రీనివాసరెడ్డి,పెచ్చెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో చెరుకువాడలో ఓటీఎస్ దస్తావేజు అందిస్తున్న మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు

ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



పాలకొల్లులో జాతీయ బాలికల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



మొగల్తూరులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు



బూరుగుపల్లిలో సమావేశంలో పాల్గొన్న విద్యార్థినులు

పాలకొల్లు సెంట్రల్: బాలికలందరూ బాలురుతో సమానంగా విద్యలో పోటీపడాలని వైద్యాధికారి డాక్టర్ జాన్ లియో తెలిపారు. స్థానిక జీవీఎస్‌విఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్‌లియో బాలికల సంరక్షణ కోసం ఐరన్ మాత్రలను అందజేసి, హెచ్‌బీ పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్, నిట్టల శైలజ పాల్గొన్నారు. అలాగే స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డాక్టర్ బి.సుబ్బలక్ష్మి, డాక్టర్ ఎం.రామకృష్ణ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.యామిని తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శోబారాణి ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్, ఏపీఎస్ఎస్‌డీసీ జిల్లా మేనేజర్ ఎ.రెడ్డి, శిరీష, మురళీకృష్ణ పాల్గొన్నారు.

మొగల్తూరులో..

మొగల్తూరు: బాలికలు అన్ని రంగాలలో ధైర్యంగా ముందుండేలా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్ కోరారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.అనిత కుమారి, సీడీపీఓ బి.ఉర్మిల, సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ పడవల మేరీ, ఏపీఎం సుభాషిణి పాల్గొన్నారు.

యలమంచిలో..

యలమంచిలి: బాలికల ఆరోగ్య, సామాజిక రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహాలక్ష్మి అన్నారు. బాలిక దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు దొడ్డిపట్ల, మేడపాడు, యలమంచిలి సెక్టార్లలోని ఉన్న అన్ని పాఠశాలల్లో మంగళవారం పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.

పెనుగొండలో..

పెనుగొండ: బాలికలు అన్ని రంగాల్లో ఎదిగి ముందంజ వేయాలని పెనుగొండ ఎస్కేవీఆర్ ఎస్వీకేపీ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఇందుకూరి పద్మావతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మంగళవారం పెనుగొండ బాలికొన్నత పాఠశాలలో అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు ఎం.విజయకుమారి, డబ్ల్యూపీఎస్ జి.సరస్వతి, ఎం.కుసుమ, ప్రిస్కిల్లా, ఉమామహేశ్వరి, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.అలాగే సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 10 అంగన్‌వాడీ కేంద్రాలు సంయుక్తంగా బాలికల జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు వీఎంఎం రూతుకుమారి, హెచ్‌ఎం కె.శ్రీరామచంద్రమూర్తి, సచివాలయ మహిళా పోలీసులు కె.తనయ, వి.కరుణ పాల్గొన్నారు.

ఆలమూరులో..

పెనుమంత్ర: బాలికలు విద్యావంతులై చట్టాలపై అవగాహన పెంచుకోవాలని భట్లమగుటూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్‌ఎడ్యుకేటర్ రామారావు అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలమూరులోని డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెనుమంత్ర ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికా అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఆర్.నాగలక్ష్మి, జి.ఆదిలక్ష్మి, భట్లమగుటూరు పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ రామారావు, హెచ్‌ఎం ఎం.రాజేశ్వరి, సీహెచ్ రవీనా తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: లింగ వివక్షత, యక్త వయస్సులో ఎదుర్కొనే పలుసమస్యలు గురించి బాలికలంతా అవగాహన కల్పించుకోవాలని సీతారామపురం క్లస్టర్ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో) నేలపూడి సారారాణి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సీతారామపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో బాలికలకు వివిధ అంశాలపై సారారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తోట మీనాకుమారి, మహిళాపోలీస్ పంపన వాసంతి, హెల్త్ అసిస్టెంట్ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు నల్లి జయకుమారి, నల్లి నిర్మల పాల్గొన్నారు.



పెనుగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఆలమూరులో బాలికలకు అవగాహన కల్పిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది



సీతారామపురంలో ర్యాలీ నిర్వహితున్న నిర్వహిస్తున్న దృశ్యం

రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు

పాలకొల్లు సెంట్రల్: ప్రస్తుతం పట్టణంలో రూ. 3 కోట్లతో 79 పనులు జరుగుతున్నాయని మునిసిపల్ కమిషనర్ బుద్ధ రామ సత్య శేషాద్రి తెలిపారు. మంగళవారం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేషాద్రి మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి జేసీబీ ఒకటి కావాలన్నారు. ప్రస్తుతం పట్టణంలో రెండు పూటలా తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఇంకా పట్టణ శివారు ప్రాంతంలో తాగునీటి సమస్య ఉన్నట్లు తెలిసిందన్నారు. ప్రస్తుతం రూ.15 కోట్ల వ్యయంతో వాటర్ వర్క్స్‌లో అదనపు ఫిల్టర్ బెడ్, ఓహెచ్‌ఆర్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ వేసవిలో ఆ పనులు పూర్తి చేస్తే పట్టణ శివారు ప్రాంతాల్లో కూడా తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ పనులు ఈ వేసవి నాటికి పూర్తయ్యేలా వేగవంతం చేయిస్తామన్నారు. పట్టణంలో రోడ్లపై పశువుల బెడద ఎక్కువగా ఉందన్నారు. వాటిని కట్టడి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ ఇంజనీర్ సాంబశివుడు, టీపీఓ వీరబ్రహ్మం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, ఆర్ఐ శ్రీనివాసరాజు, సీఎంఎం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శేషాద్రి

రంగనాథరాజును కలిసిన యాదవ సంఘ సభ్యులు

పెనుమంత్ర: పెనుమంత్ర మండలం పాలమూరు గ్రామానికి చెందిన యాదవ సంఘ సభ్యులు మంగళవారం మాజీ మంత్రి, ఆచంట శాసన సభ్యులు, జిల్లాపార్టీ అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాధరాజు మర్యాదపూర్వకంగా కలిసినట్లు పాలమూరు వైఎస్సార్ సీపీనాయకులు మాజీ ఉప సర్పంచ్ మేనీడి సత్యనారాయణ తెలిపారు. పాలమూరులో యాదవ సంఘ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు భోగ అప్పారావు, అక్కయ్య, సారిపల్లి గోపాలకృష్ణ, పొండ్రీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో యాదవ సంఘ సభ్యులు

క్రీడలతో స్నేహం అభివృద్ధి

యలమంచిలి: వివిధ గ్రామాలకు చెందిన వారి మధ్య స్నేహ సంబంధాలని పెంచడంలో క్రీడలు ప్రముఖ పాత్ర వహిస్తాయని మేడపాడు ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ అన్నారు. సంక్రాంతి సందర్భంగా మేడపాడు గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో మేడపాడు, నేరేడుమిల్లి జట్లు విజేతలుగా నిలిచాయి. విజేతలకు మంగళవారం ఆమె సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గుర్రాల వెంకట్రావుతో కలిసి వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేయడమే కాకుండా మనిషిని ఆరోగ్య వంతునిగా చేస్తాయన్నారు. వయస్సుతో ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, గంధం సత్యకీర్తి, అడబాల రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మేడపాడులో వాలీబాల్ విజేతలకు నగదు బహుమతి అందజేస్తున్న నాయకులు

నా వెనుక జగన్ అనే శక్తి ఉంది

జిల్లా పరిషత్ ఛైర్మన్ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: ' నా వెనుక జగన్ అనే శక్తి ఉంది.. వైఎస్సార్ కుటుంబ సభ్యులే నా బలం... సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను నమ్మను.. పాలకొల్లులో వైఎస్సార్ సీపీ గెలిపించడమే తన లక్ష్యం' అని జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ స్పష్టం చేశారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో అన్నపూర్ణ నర్సింగ్ స్కూల్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన పట్టణ సచివాలయ కన్వీనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, పట్టణ సచివాలయ ఇన్‌చార్జ్, పట్టణ పార్టీ అధ్యక్షులతో సమన్వయం చేసుకుని ప్రతీ పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల మంది గృహ సారథులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించనున్నారని, వీరికి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు శ్రీనివాస్ వెల్లడించారు. పట్టణ సచివాలయ ఇన్‌చార్జ్ ఎంఎస్ వాసు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెన్మెత్స వెంకట సూర్యనారాయణరాజు (డీటీడీసీ బాబు), రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, మాజీ సర్పంచ్ పెదపాటి హవీలా, రావాడ సతీష్, వీరా శ్రీనివాసరావు పాల్గొన్నారు.




ఉల్లంపర్రులో సచివాలయ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ ఛైర్మన్ కవురు శ్రీనివాస్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మార్పునకు ఆదేశాలు

యలమంచిలి: అడవిపాలెం గ్రామ దేవత కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మరొక సురక్షిత ప్రదేశంలో ఏర్పాటు చేయాలని జెడ్పీ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఆదేశించారు. ఆలయ పక్కగా తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. దీంతో జాతరలు, ఉత్సవాల సమయంలో ప్రజలు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరకు వెళ్తున్నారు. ఆ సమయంలో ప్రమాదం జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రదేశానికి మార్చాలని గ్రామస్తులు జెడ్పీ ఛైర్మన్, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్‌ను కలిసి కోరారు. దీంతో మంగళవారం ఆలయం వద్దకు వచ్చిన శ్రీనివాస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పరిశీలించి మరొకప్రదేశానికి మార్చాలని ఎలక్ట్రికల్ ఏఈ డి.రాజీవ్‌కు సూచించారు. ఆయన వెంట పార్టీ నాయకులు తోట రామకృష్ణ, విస్సా అప్పారావు, పితాని శ్రీనివాస్, పెచ్చెట్టి ఏడుకొండలు, తంగెళ్ల రామకృష్ణ, బొలిశెట్టి జాజినాయుడు, పితాని బోసు, బొలిశెట్టి రావులియ్య, బి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వాసవీ శాంతి థాంలో హోమాలు

పెనుగొండ: అఖిల భారత శ్రీ వాసవీ పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసవీ శాంతి థాంలోని 90 అడుగుల వాసవీ మాత పంచలోహ విగ్రహ నాలుగో ప్రతిష్ఠాపన మహోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఉదయం క్షేత్ర పీఠాధిపతి కృష్ణానంద పురి స్వామిజీ పర్యవేక్షణలో ట్రస్ అధ్యక్షుడు డాక్టర్ పీఎన్ గోవిందరాజులు, ఉమా దంపతులు మహా గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం పుణ్యాహవచన, పంచగవ్య ప్రాసన, దీక్షాధారణ, రక్షాబంధన, అగ్ని ప్రతిష్ఠాపన, మండపారాధన నిర్వహించారు. వాసవీ శాంతి థాంలో ప్రతిష్ఠాపించబడే ద్వాదశ జ్యోతిర్లింగాలకు హోమంలు, లక్ష్మీ గణపతి హోమం రుద్ర హోమం నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగములకు జాలాధివాసం, క్షీరాభివాసం నిర్వహించారు.



పెనుగొండ వాసవీ శాంతి థాంలో హోమాలు నిర్వహిస్తున్న గోవిందరాజు దంపతులు

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

పెనుమంత్ర: మండలంలోని జుత్తిగ గ్రామంలో గురువారం శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ పునః ప్రతిష్ఠాపన నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజా విరాళం రూ. 35 లక్షలతో నిర్మించిన ఆలయంలో నూతన విగ్రహాన్ని పునః ప్రతిష్ఠ చేస్తారని, ఈ సందర్భంగా మంగళవారం హోమ పూజలు ప్రారంభించినట్లు తెలిపారు.

క్లుప్తంగా

ఫ్యామిలీ డాక్టర్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ముత్యాలపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

మొగల్తూరు: గ్రామాల్లో ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందించే ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దినేష్ కుమార్ కోరారు. మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 70 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, సిబ్బంది హనుమంతురావు, సీహెచ్ తులసమ్మ, బంగారమ్మ, విజయలక్ష్మి, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉల్లంపర్రులో గడపగడపకు మన ప్రభుత్వం

పాలకొల్లు అర్బన్: మండలంలోని ఉల్లంపర్రు పంచాయతీ పరిధిలోని పార్వతీనగర్, సత్యసాయి కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పట్టణ సచివాలయ కన్వీనర్ ఎంఎస్ వాసు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మరింత విస్తృతంగా పరకాల ట్రస్ట్ సేవలు

పోడూరు: ఇటీవల కొంతకాలంగా పరకాల ట్రస్ట్ సేవలను మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ పరకాల సూర్యమోహన్ తెలిపారు. కవిటంలోని ట్రస్ట్ భవనంలో మంగళవారం ట్రస్ట్ కార్యదర్శి రమేష్‌బాబు, ట్రస్టీ రాజేశ్వరరావులతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2002 ఏర్పాటైన పరకాల ట్రస్ట్ ద్వారా ప్రతీఏటా పేద విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అయితే 2022 నవంబరు నుంచి హైదరాబాద్‌కు చెందిన నెట్ క్రేకర్ సాఫ్ట్‌వేర్ సంస్థ సౌజన్యం, సహకారంతో తమ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేశామన్నారు.

సేవా అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

పెనుగొండ: ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నవారికి అందించే సేవా అవార్డులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్స్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రొక్కాల నాగబుజ్జి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సేవలందించే వారిని ఎంపిక చేసి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవా రత్న అవార్డ్స్, మదర్ థెరిస్సా సేవా రత్న, విలియం కేరి సేవా రత్న, అబ్దుల్ కలాం సేవారత్న అవార్స్ అందిస్తామని తెలిపారు. వివరాలకు 63056 83467కు ఫోన్ చేయాలని సూచించారు.

పుష్పరాజ్‌కు జాతీయ అవార్డు



నన్నేటి పుష్పరాజ్

పెనుగొండ: లమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్‌కు బెస్ట్ సోషల్ వర్కర్ జాతీయ అవార్డు పురస్కారం లభించింది. ఈ మేరకు మంగళవారం పుష్పరాజు విలేకరుమాట్లాడుతూ 2023 సంవత్సరానికి గాను విశాఖపట్నంకు చెందిన చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమన చిన్నారావు ప్రకటించారని వివరించారు. ఈ నెల 26న ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో జరిగే కార్యక్రమంలో అవార్డు అందిస్తారని తెలిపారు. పుష్పరాజుకు అవార్డు రావడంపై రాష్ట్ర కార్యదర్శి సంధి జయరాజు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండే సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లేరాజకుమార్, పిట్టా వినోద్, గోర్ల గోపి, దాసరి చిరంజీవిలు హర్షం వ్యక్తం చేశారు.

వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

నరసాపురం రూరల్: వృద్ధ తల్లిదండ్రుల సంరక్షణను చూడాల్సిన నైతిక బాధ్యత పిల్లలపై ఉంటుందని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ (బుజ్జి) అన్నారు. సీనియర్ సిటిజన్ హక్కుల పరిరక్షణ ్డ జ మంగళవారం స్థానిక అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతి టగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రులు కోర్టును ఆశ్రయించి మనోవృత్తి పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, కటికిరెడ్డి కరుణకుమార్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అందే రంగారావు, కార్యదర్శి షేక్ సిలార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

మొగల్తూరు: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఫేష్ యాప్ రద్దు చేసి, పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కిటికీలు, గుమ్మాల పంపిణీ

మొగల్తూరు: కాళీపట్నం పడమరలోని జగనన్న కాలనీలోని లబ్ధిదారులకు కిటికీలు, గుమ్మాలను వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం అందజేశారు. గ్రామానికి చెందిన సొసైటీ చైర్మన్ దొంగ నాగముని, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు జక్కంశెట్టి ఏడుకొండలు తదితరులు నాలుగు కిటికీలు,గుమ్మాలను అందజేయడంతో లబ్దిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్‌పామ్ సాగు ద్వారా అధిక లాభాలు

మొగల్తూరు: ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని ఆయిల్ పామ్ మేనేజర్ పి.వీరభద్రరావు తెలిపారు. మంగళవారం కేపీ పాలెం సౌత్ పంచాయతీలోని రైతు భరోసా కేంద్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. తీర ప్రాంత గ్రామాల్లో సాగు చేస్తున్న సర్వే, మామిడి పంట కంటే ఆయిల్ పామ్ ద్వారా అధిక దిగుబడితోపాటు అధిక లాభాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు అందే నరసింహరావు, వ్యవసాయ సలహా మండలి వైస్ చైర్మన్ కంచర్ల బాబులు, ఉద్యాన సహాయకుడు మోహన్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.